క్లుప్తంగా

జాగ్రత్తలు తీసుకోండి..

గరుగుబిల్లి: ఎండలు విజృంభిస్తున్న నేపథ్యంలో వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈఓపీఆర్డీ ఎల్.గోపాలరావు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. 65 ఏళ్లు పైబడిన వారు, వృద్ధులు, చిన్నారులు ఎండల్లో తిరగకూడదని సూచించారు. ఉపాధి పనులు ఉదయం పదిన్నరలోపు చేసుకుని ఇంటికి చేరుకోవాలన్నారు.

కఠిన చర్యలు తప్పవు


డిగ్రీ కళాశాల ప్రాంగణంలో తనిఖీలు చేపడుతున్న పోలీసులు

పాలకొండ రూరల్: విద్యాసంస్థల పరిసరాల్లో, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై కె. ప్రయోగమూర్తి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంతో పాటు పలు ఆలయం వద్ద డ్రంకన్‌డ్రైవ్ పరీక్షలు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి అపరాధరుసుం విధించారు. తనిఖీల్లో ఏఎస్సైలు ఝాన్సీరాణి, ధర్మారావు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

దాడులు తగవు..

● మాజీ ఎమ్మెల్యే కళావతి


కళావతి, మాజీ ఎమ్మెల్యే

పాలకొండ రూరల్: కశ్మీర్‌లో ఉగ్రమూకలు దాడి చేసి అమాయకులను పొట్టన పెట్టుకోవడం దారుణమని మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గల దేశంలో కేవలం విధ్వంసం సృష్టించడమే లక్ష్యంగా ఈ తరహా పిరికిపంద చర్యలకు పాల్పడడం సరికాదని పేర్కొన్నారు. దాడుల్లో మృతి చెందిన వారికి సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

వైద్యసేవలపై ఆరా..


రికార్డులు తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌ఓ భాస్కరరావు

కొమరాడ: మండలంలోని కొమరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌ఓ భాస్కరరావు బుధవారం సందర్శించి వైద్యసేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు. ల్యాబ్ నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గర్భిణుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యుడు అరుణ్‌కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గున్నారు.

ఇసుక తవ్వకాలపై తనిఖీలు

సాక్షి ఎఫెక్ట్...

కొమరాడ: మండలంలోని కూనేరు రామభద్రపురం నాగావళి నదీ గర్భం వద్ద జరుగుతున్న ఇసుక తవ్వకాలపై బుధవారం తనిఖీలు చేపట్టినట్లు జిల్లా గనులు, భూగర్భ శాఖాధికారి కార్యాలయం రాయిల్టీ ఇన్‌స్పెక్టర్ ఎస్ఎస్ అహ్మద్ తెలిపారు. ఈనెల 22న సాక్షి దినపత్రికలో ఇసుక తవ్వకాలపై ప్రచురితమైన కథనానికి స్పందించి తనిఖీలు చేపట్టారు. తవ్వకాలకు సంబంధించి ఎటువంటి అనుమతులు లేకపోవడంతో వాహనాలను సీజ్ చేసినట్లు చెప్పారు.

మలాథియాన్ పిచికారీపై అవగాహన


మలాథియాన్ పిచికారీపై అవగాహన కల్పిస్తున్న సూర్యనారాయణ, తదితరులు

గుమ్మలక్ష్మీపురం: మలాథియాన్ పిచికారీపై అవగాహన తప్పనిసరని జిల్లా సహాయ మలేరియా నివారణధికారి సూర్యనారాయణ అన్నారు. మండలంలోని మూడు పీహెచ్‌సీల సిబ్బందికి బుధవారం క్షేత్రస్థాయి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మలేరియా కేసులను నిరోధించాలంటే శతశాతం స్ప్రేయింగ్ జరగాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాల్మన్‌రాజు, ఆరోగ్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

చెరువు ఆక్రమణలపై దృష్టి సారించండి

పాలకొండ రూరల్: మండలంలోని పద్మనాభ చెరువు ఆక్రమణలకు గురవుతున్నట్లు అభ్యుదయ రైతు కండాపు ప్రసాదరావు అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక సచివాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ చెరువు గర్భం దిగువ భాగంలో పాలకొండ, లుంబూరు, రుద్రిపేట, తదితర గ్రామాలకు చెందిన రెండు వందల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉందన్నారు. ఆక్రమణల వల్ల సాగునీరందక రైతులు గగ్గోలు పెడుతున్నారని తెలిపారు.

సత్తా చాటిన ‘సర్కారు’ విద్యార్థులు

● పదో తరగతి ఫలితాల విడుదల
● ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు


పాలకొండ రూరల్: చిన మంగళాపురంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు


పాలకొండ రూరల్: ఉత్తమ మార్కులు సాధించిన ఎం. సింగుపురం విద్యార్థులతో హెచ్‌ఎం, సహ ఉపాధ్యాయులు

పాలకొండ రూరల్: సర్కారు పాఠశాలల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. బుధవారం విడుదలైన ఫలితాల్లో కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులకు దీటుగా నిలిచారు. మండలంలోని చిన మంగళాపురం గ్రామానికి చెందిన పాలూరి నిఖిత గ్రామంలో గల జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతూ 583 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. ఇదే పాఠశాలకు చెందిన ఎన్ని వర్షిణి 580.. కొత్తకోట బిందుశ్రీ 568 మార్కులు సాధించారని హెచ్‌ఎం జామి రవి తెలిపారు. 35 మందికి గాను 32 మంది పాసయ్యారన్నారు.

మూడో సారి శతశాతం..

మండలంలోని ఎం.సింగుపురం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు వరుసగా మూడవ దఫా శతశాతం ఉత్తీర్ణత సాధించి హ్యాట్రిక్ కొట్టారు. ఈ ఏడాది తమ పాఠశాల నుంచి 63 మంది పరీక్షలకు హాజరుకాగా వారిలో 62 మంది ప్రథమ శ్రేణిలో నిలువగా ఒక్కరు మాత్రమే ద్వితీయ స్థానంలో నిలిచారని హెచ్‌ఎం బెజ్జిపురం సంఘంనాయుడు తెలిపారు. సూరు గీతిక 579.. ముదిలి భార్గవి 575.. తీగల నవ్యశ్రీ 571 మార్కులు సాధించారు. బడ్డు మాసింగి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల నుంచి 26 మంది పరీక్షలు రాయగా శతశాతం ఫలితాలు సాధించారు. అట్టలి సమీపంలో గల సేయింట్ డొమనిక్ (ఎయిడెడ్) పాఠశాల నుంచి 33 మంది పరీక్షలకు హాజరు కాగా అందరూ పాసయ్యారు.

మండలంలో.....

పాలకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 73 మందికి 57 మంది.. పెద్దకాపువీధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 95 మందికి 85.. జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 69 మందికి 61.. తంపటాపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 51 మందికి 45.. భాసూరు జెడ్పీహెచ్ఎస్ నుంచి 41 మందికి 28.. పాలకొండ జీటీడబ్ల్యూఏ హెచ్ఎస్ నుంచి 17 మంది విద్యార్థులకు 13 మంది ఉత్తీర్ణత సాధించారు.

ప్రభంజనం..


మీసాల ఐశ్వర్య (582)


ఖేంద్రగల లోకేష్ (583)

కొమరాడ: మండలంలోని 12 ప్రభుత్వ పాఠశాలల్లో 509 మంది విద్యార్థులకు గాను 477 మంది పాసయ్యారు. మాదలింగి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన మీసాల ఐశ్వర్య 582, కోటిపాం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ఖేంద్రగల లోకేష్ 583 మార్కులు సాధించారు. విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి జామి నారాయణస్వామి, ఎంపీపీ శెట్టి శ్యామల, ఉపాధ్యాయులు అభినందించారు.

మెరిసిన బాలికలు..


ఎస్.జెస్సీ, (579)


ఎల్.అక్షయ (579)


ఎస్.కీర్తి (578)


ఎ.ప్రణీత (575)


దూబ, సౌమ్య (570)

సీతంపేట: మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులు మంచి మార్కులతో మెరిశారు. హడ్డుబంగి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన ఎస్.జెస్సీకి 579.. ఏపీటీడబ్ల్యూఆర్ బాలికల పాఠశాలకు చెందిన ఎల్.అక్షయకు 579, ఎస్.కీర్తి 578 మార్కులు సాధించారు. స్థానిక హైస్కూల్‌లో చదువుతున్న ఎ.ప్రణీతకు 575, దూబ శరణ్యకు 570 మార్కులు వచ్చాయి.

టెన్త్ ఫలితాలు భేష్..


మండంగి శ్వేత (578)


మండంగి శిరీష (572)


కొండగొర్రి జానకి (571)


మనస్విని (571)

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని 13 పాఠశాలల నుంచి 661 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 654 మంది ఉత్తీర్ణులయ్యారు. 8 పాఠశాలలకు శాతశాతం ఉత్తీర్ణత లభించింది. ఈ మేరకు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల (భద్రగిరి) లో 43 మందికి 43.. గుమ్మలక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 43 మందికి 41.. ఏపీటీడబ్ల్యూఆర్ గర్ల్స్ స్కూల్ (భద్రగిరి)లో 76 మందికి 76.. రేగిడి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో 77 మందికి 77.. దుడ్డుఖల్లు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలురు నుంచి 23 మందికి 23.. కేదారపురం కాలనీ జీటీడబ్ల్యూఏ గర్ల్స్ స్కూల్ నుంచి 41 మందికి 40.. కొత్తగూడ జీటీడబ్ల్యూఏ బాయ్స్ స్కూల్‌లో 52 మందికి 50.. తాడికొండ జీటీడబ్ల్యూఏ బాయ్స్ స్కూల్‌లో 42 మందికి 41.. టిక్కబాయి జీటీడబ్ల్యూఏ బాయ్స్ స్కూల్‌లో 64 మందికి 64.. పి.ఆమిటి జీటీడబ్ల్యూఏ గర్ల్స్ స్కూల్ నుంచి 58 మందికి 58.. గుమ్మలక్ష్మీపురం కేజీబీవీ నుంచి 36 మందికి 35 మంది, భద్రగిరి ఏపీటీడబ్ల్యూఆర్ బాయ్స్ స్కూల్ నుంచి 73 మందికి 73 మంది ఉత్తీర్ణత సాధించారు. మండలానికి చెందిన మండంగి శ్వేత (578), మండంగి విరీష (572), కొండగొర్రి జానకి (572), సామల మనస్వి 571 మార్కులతో రాణించారు.

అబ్బాయిలు టాప్ లేపారు..


మాసాపు రోహిత్ (588)


శివ్వాల ప్రణవి (582)

భామిని: పదో తరగతి ఫలితాల్లో అబ్బాయిలు మంచి ఫలితాలు సాధించారు. ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి గౌడో జగదీష్ 590 మండల టాపర్‌గా నిలిచాడు. అలాగే మండలానికి చెందిన గౌడో జీతు (588), మాసాపు రోహిత్ (588), గెల్లంగి కావ్య (586), బర్రి గుణశేఖర్ (586), గుర్జాపు జ్యోత్స్న (583), శివ్వాల ప్రణవి (582) మార్కులతో రాణించారు. ఈ మేరకు విద్యార్థులను ఎంఈఓలు శ్రీనివాస్, భాస్కరరావు అభినందించారు.


మోడల్ స్కూల్‌లో విజేతలకు అభినందిస్తున్న ఎంఈఓలు, ప్రిన్సిపాల్

92.21 శాతం ఉత్తీర్ణత..


విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం శ్రీరామ చంద్రమూర్తి, తదితరులు


బొంగు పవిత్ర (587)


గుంట్రెడ్డి సుదేష్ణ (575)

గరుగుబిల్లి: మండలంలోని ఎనిమిది జెడ్పీ ఉన్నత పాఠశాలు, కేజీబీవీ, డా.బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, ఒక ప్రైవేట్ పాఠశాల నుంచి 475 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 92.21 శాతంతో 438 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కొత్తూరు జెడ్పీహెచ్ఎస్‌లో 14 మందికి 14.. గరుగుబిల్లిలో 80 మందికి 74.. రావివలసలో 67 మందికి 55.. తోటపల్లిలో 47 మందికి 45.. ఉల్లిబద్రలో 46 మందికి 43.. మార్కొండపుట్టిలో 46 మందికి 40.. రావుపల్లిలో 20 మందికి 18.. నాగూరులో 34 మందికి 33.. రావివలస కేజీబీవీలో 35 మందికి 31.. గరుగుబిల్లి డా.బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 76 మందికి 74 మంది ఉత్తీర్ణత సాధించారు. గరుగుబిల్లిలోని శ్రీసాయి నికేతన్‌లో 13 మందికి గాను 12 మంది ఉత్తీర్ణత సాధించారు. కాగా మండలంలోని కొత్తూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన బొంగు పవిత్ర 587..గుంట్రెడ్డి సుదేష్ణ 575 మార్కులతో రాణించారు. విద్యార్థులను ఎంఈఓ దత్తి అప్పలనాయుడు, ఎంఈఓ-2 కె.కొండలరావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

సత్తాచాటిన రేగులపాడు కేజీబీవీ బాలికలు


జి.నందిని (582)


ఎం.శ్రీవిద్య (575)


బి.యమున (570)

వీరఘట్టం: రేగులపాడు కేజీబీవీ బాలికలు పదో తరగతి ఫలితాల్లో మరోసారి సత్తాచాటారు. పి.నందిని 582, ఎం.శ్రీవిద్య 575, బి.యమున 570 మార్కులు సాధిచారు. మొత్తం 39 మంది బాలికల్లో 34 మంది 500లకు పైగా మార్కులు సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ డి.ఉషారత్న కుమారి, ఉపాధ్యాయులు అభినందించారు.)

‘పది’ ఫలితాలలో హవా..


పి. వర్ష (582)ను అభినందిస్తున్న జెడ్పీహెచ్ఎస్, చిన మేరంగి ప్రధానోపాధ్యాయురాలు ముత్యాలు

జియ్యమ్మవలస: మండలంలోని చినమేరంగి, జియ్యమ్మవలస, పెద బుడ్డిడి, చినకుదమ, పిప్పలబద్ర, పెదమేరంగి, బీజేపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఫలితాలలో హవా కనబరిచారు. పెదమేరంగి పాఠశాలలో 54 మందికి అందరూ పాసైనట్లు ప్రధానోపాధ్యాయురాలు పువ్వల పార్వతి తెలిపారు. చినమేరంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 73 మందికి 69 మంది పాసవ్వగా 582 మార్కులతో పి. వర్షం రాణించింది. పెదబుడ్డిడి పాఠశాలలో 19 మందికి 19 మంది ఉత్తీర్ణత సాధించారు. పిప్పలబద్రలో 16 మందికి 16.. చినకుదమలో 20 మందికి 17 మంది ఉత్తీర్ణత సాధించగా.. సూరు హాసిని 578 మార్కులు సాధించింది. విద్యార్థులను ఎంఈఓ -1 గౌరునాయుడు, ఎంఈఓ -2 శ్రీనివాసరావు అభినందించారు.

తమ్మినాయుడు విద్యార్థుల ప్రతిభ..


ఆర్ మౌనిక (595)


ఎస్. భార్గవి (594)


కావ శ్రీ, (592)


కె అక్షయ, (589)

పాలకొండ: పట్టణంలోని తమ్మినాయుడు పాఠశాలకు చెందిన రేజేటి మౌనిక 595 మార్కులు, తలచింతల దినేష్ 594, సారోతి భార్గవి 593 మార్కులు సాధించారు. 91 మంది విద్యార్థులు 500కు పైబడి మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ జి. తిరుపతిరావు తెలిపారు.

రాణించిన సత్యసాయి విద్యార్థులు

స్థానిక సత్యసాయి విద్యాసంస్థకు చెందిన పాదిలాపు కావ్యశ్రీ 592 మార్కులు సాధించింది. 42 మంది విద్యార్థులు 500కు పైబడి మార్కులు సాధించారని కళాశాల యాజమాని లక్ష్మీనారాయణ తెలిపారు.

వేకానంద విద్యార్థుల హవా..

పట్టణంలోని వివేకానంద పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన కె. అక్షయ 589 మార్కులు సాధించింది. 58 మంది విద్యార్థులు 500కు పైబడి మార్కులు సాధించారని పాఠశాల యాజమాని గవర పారినాయుడు తెలిపారు.

వ్యవసాయ సామగ్రి పంపిణీ


గిరిజనులకు పరికరాలు అందిస్తున్న పీహెచ్‌ఓ గణేష్, హెచ్‌ఏ ఎర్రన్న

భామిని: మండలంలోని బొడ్డగూడకు చెందిన 39 మంది గిరిజన రైతులకు మార్సియస్ పైనాపిల్ సాగుకు అవసరమైన బ్యాటరీ స్ప్రేయర్లు, వేపపిండి, వేపనూనెలను ఐటీడీఏ పీహెచ్‌ఓ గణేష్ బుధవారం అందజేశారు. వెలుగు అసోసియేషన్ స్వచ్ఛంధ సంస్థ డైరెక్టర్ బి.సంజీవరావు సాగుకు సంబంధించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్‌కే హెచ్‌ఏ ఎ.ఎర్రన్న, ఎస్‌పీఎం మండల కోఆర్డినేటర్ మోటక అంబోజీ, ఐసీఆర్‌పీలు, గిరిజన రైతులున్నారు.

ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య


ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీసీ నాయకులు

గుమ్మలక్ష్మీపురం/కురుపాం: టూరిస్టులపై ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య అని కురుపాం ఎంపీపీ శెట్టి పద్మావతి, జెడ్పీటీసీ సభ్యురాలు గొర్లి సూజాత, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు నిషార్, వైఎస్సార్ సీపీ అధికారి ప్రతినిధి శెట్టి నాగేశ్వరరావు, వైస్ సర్పంచ్ ఆదిల్ అన్నారు. కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ మండల కేంద్రంలో బుధవారం రాత్రి క్యాండిల్ ర్యాలీ నిర్వహిచారు.

సైకిల్ షెడ్ ప్రారంభం


సైకిల్ షెడ్ ప్రారంభిస్తున్న ఎంపీటీసీ సభ్యుడు టింగ అన్నాజీరావు, హెచ్‌ఎం వెంకటరమణ

భామిని: బత్తిలి జెడ్పీ ఉన్నత పాఠశాలలో దాత బొమ్మాన కృష్ణారావు ఏర్పాటు చేసిన సైకిల్ షెడ్, సిమెంట్ బెంచీలు, రచ్చబండను ఎంపీటీసీ సభ్యుడు టింగ అన్నాజీరావు, హెచ్‌ఎం రాడ వెంకటరమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా దాత కృష్ణారావు మాట్లాడుతూ.. తన తండ్రి మాజీ హెచ్‌ఎం, మాజీ సర్పంచ్ బొమ్మాన త్రినాథం జ్ఞాపకార్థం పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు.

విద్యార్థుల అవసరాలు తీర్చడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

పాలకొండ / పాలకొండ రూరల్: అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక శాఖాధికారి జామి సర్వేశ్వరరావు అన్నారు. పట్టణంలోని పలు వ్యాపార సంస్థల్లో ఫైర్ సేఫ్టీ నియమ నిబంధనలపై బుధవారం తనిఖీలు చేపట్టారు. అనంతరం అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.

సీతంపేట ఐటీడీఏ పరిధిలో ఉత్తమ ఫలితాలు

సీతంపేట: సీతంపేట ఐటీడీఏ పరిధిలోని పాఠశాలలు 91.31 శాతం ఫలితాలు సాధించాయి. 16 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, రెండు గురుకులాల్లో విద్యార్థులు శతశాతం ఫలితాలు సాధించారు. మొత్తం 1680 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 1534 మంది ఉత్తీర్ణత సాధించారు. శతశాతం ఫలితాలు సాధించిన వాటిలో దోనుబాయి, బడ్డుమాసింగి, చిన్నబగ్గ, పెద్దపొల్ల, శంబాం, బుడగరాయి, మల్లి, ముత్యాలు, హడ్డుబంగి, ఓంద్రుజోల, సామరెల్లి, పూతికవలస, గంగంపేట, భీంపురం, బరణికోట, నేలబొంతు ఆశ్రమపాఠశాలలు ఉన్నాయి. మల్లి బాలుర గురుకులం, సీతంపేట ఏపీ ఆర్ బాలికల పాఠశాలలు శతశాతం ఫలితాలు సాధించాయి. కేజీబీవీ పాఠశాల బాలికలు అందరూ ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వోన్నత పాఠశాలలో 98 శాతం ఫలితాలు వచ్చాయి. సీతంపేట బాలికల ఆశ్రమపాఠశాల 98.90 శాతం, బాలుర ఆశ్రమ పాఠశాల 98.4 శాతం ఫలితాలు సాధించారు. సీతంపేట ఏపీటీడబ్లూఆర్ బాలుర పాఠశాల 98.48 శాతం ఫలితాలు వచ్చాయి. ఐటీడీఏ పీఓ యశ్వంత్‌కుమార్ రెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ అన్నదొర, డిప్యూటీ ఈఓ ప్రసన్న కుమార్, ఏఎంవో కోటిబాబు, సీఎంవో చిరంజీవి, జీసీడీవో రాములమ్మ తదితరులు ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు.

పౌష్టికాహారం తప్పనిసరి


పౌష్టికాహార ప్రదర్శన

సీతంపేట: గర్భిణీలు పౌష్టికాహారం సక్రమంగా తీసుకోవాలని సీడీపీఓ పి. రంగలక్ష్మి సూచించారు. మండలంలోని చిన్నబగ్గ కాలనీలో పోషణ్ పక్వాడ్ ముగింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వెయ్యి రోజుల కార్యక్రమంలో భాగంగా శిశువుకు రెండేళ్లు వచ్చిన వరకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. ఇమ్యునైజేషన్.. తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో ప్రసన్నరామ్ ప్రతిభ


ప్రసన్నరామ్‌కు ధ్రువపత్రం అందిస్తున్న హెచ్‌ఎం, తదితరులు

పాలకొండ రూరల్: మండలంలోని తంపటాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కొగాన ప్రసన్నరామ్ చిత్ర లేఖనం పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు హెచ్‌ఎం టి.పద్మావతి అన్నారు. ఇటీవల మహరాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఎంఎఫ్ హుస్సేన్ చిత్రలేఖనం పోటీల్లో ప్రసన్నరామ్ ప్రథమ స్థానంలో నిలిచాడని తెలిపారు. బుధవారం స్థానిక పాఠశాల ఆవరణలో విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో జి.మురళి, తదితరులు పాల్గొన్నారు.

పంటల ధ్రువీకరణతో రైతులకు ప్రయోజనం


శిక్షణలో మాట్లాడుతున్న రెయిన్ ఫారెస్ట్ అలియన్స్ ప్రతినిధి రోజా చంద్

గుమ్మలక్ష్మీపురం: పంటల ధ్రువీకరణతో రైతులకు ప్రయోజనం ఉంటుందని రెయిన్ ఫారెస్ట్ అలియన్స్ ప్రతినిధి రోజా చంద్ అన్నారు. మండల కేంద్రంలో నాబార్డు, జట్టు సంస్థ ఆధ్వర్యంలో రైతులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు పంటలను తప్పనిసరిగా ధ్రువీకరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జట్టు ట్రస్టీ డి.పారినాయుడు, డీపీఓ పి.షణ్ముకరాజు, సిలబస్ డవలప్‌మెంట్ కన్సల్టెంట్ శివాజీ, నూకం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెల 7న ఆదివాసీ ఆత్మగౌరవ సభ


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న లోవరాజు, తదితరులు

గుమ్మలక్ష్మీపురం:

ఆదివాసీ ఆత్మ గౌరవ సభ, ర్యాలీని మే 7న నిర్వహించనున్నట్లు ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ, ప్రజా సంఘాల ప్రతినిధులు తెలిపారు.ఈ మేరకు మండల కేంద్రంలో గౌరవసభకు సంబంధించిన కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ ప్రచార కమిటీ వైస్‌ఛైర్మన్ ఆర్.లోవరాజు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ నోటిఫికేషన్ వల్ల ఏ ఒక్క ఆదివాసీల్లో కూడా సంతోషం లేదన్నారు. ఆదివాసులకు ప్రత్యేక ఉద్యోగ చట్టం చేయడం.. 1/70 చట్టం పరిరక్షించడం.. ఏజెన్సీలో ఉన్న ప్రతి ఆదివాసీకి టిడ్కో తరహాలో ప్రభుత్వమే ఇళ్లను నిర్మించడం.. ఆశ్రమ పాఠశాలల్లో వైద్యసిబ్బందిని నియమించాలని కోరారు. తమ డిమాండ్ల సాధన కోసం ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో దుక్క సీతారాం, ఇంటికుప్పల రామకృష్ణ, లక్ష్మయ్య, సూర్యం, కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.